క్లుప్తంగా

మేడే పోస్టర్ ఆవిష్కరణ

ముషీరాబాద్: కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్.పద్మ, ప్రవీణ్‌లు అన్నారు. ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో 138వ మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. లింగంగౌడ్, రవీందర్, నల్లన్న, జయ, భారతి, లత, సావిత్రి, పుష్ప, వెంకటేష్‌గౌడ్ భార్గవి పాల్గొన్నారు.

'కంటి వెలుగు' శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

కాచిగూడ: ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరికీ కంటిపరీక్షలతో పాటు అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు, ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. బుధవారం నెహ్రూనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది, స్థానిక బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

హరినారాయణరెడ్డికి పురస్కారం ప్రదానం



గ్రంథావిష్కరణలో జే.డీ లక్ష్మీనారాయణ, కొలకలూరి ఇనాక్, హరినారాయణరెడ్డిలు

చిక్కడపల్లి: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాదీక్షితులు కళావేదికలో సాయంత్రం డాక్టర్ నిట్టల గోపాల్‌కృష్ణ రచించిన 'నవ్వించే నట వీరుల గ్రంథావిష్కరణ జరిగింది. హాస్యబ్రహ్మ జంధ్యాలకు అంకితమిస్తూ.. మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జే.డీ.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. తిరుమల వెంకటస్వామి ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ వ్యవహరించారు. అనంతరం నెల్లూరుకు చెందిన డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డిని కళాసుకీర్తి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సినీ దర్శకులు మహేష్‌చంద్, నిర్వాహకులు కె.మురళీమోహన్‌రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, కవి వీరుపాక్ష స్వామి, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, కవులు, రచయితలు, కళాకారులు తదితరులున్నారు.

వ్యాపార సంస్థలు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్

కాచిగూడ: వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ తీసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ సూచించారు. బుధవారం జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి కాచిగూడ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వ్యాపార సంస్థలకు ఫైర్ సేఫ్టీపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఎస్‌ఎస్ తిరుపతి నాయక్, విష్ణు, అమరేశ్వరి, దేవా, శాంతాబాయి, సుజాత తదితరులున్నారు.

సందేశాత్మక చిత్రం 'బలగం'

చిక్కడపల్లి: సందేశాత్మక చిత్రం బలగం అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం రాత్రి కళానిజం సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో బలగం సినిమా చిత్ర యూనిట్‌కు ఆత్మీయ సత్కారం గానసభలో కళా వెంకట దీక్షితులు కళావేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌ను ఘనంగా సన్మానించారు. మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధ్యక్షుడు ఎంవీ రావు, ప్రముఖ సినీ నిర్మాత మురళీధర్, సంఘ సేవకుడు డాక్టర్ వీరభోగ వసంత రాయలు, సంస్థ కార్యదర్శులు సురేందర్, పుష్పలత పాల్గొన్నారు.

అభివృద్ధిపై బీఆర్‌ఎస్ సవాళ్లు విసరడం హాస్యాస్పదం



మాట్లాడుతున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు



మాట్లాడుతున్న బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డిలు

అంబర్‌పేట: అంబర్‌పేటను అభివృద్ధి చేస్తేనే ఎమ్మెల్యేగా జి.కిషన్‌రెడ్డిని ప్రజలు మూడుసార్లు గెలిపించారని ఈ విషయాన్ని మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ విస్మరిస్తూ పదే పదే కిషన్‌రెడ్డిని విమర్శించడం శోచనీయమని బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బీ.వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, రాష్ట్ర నాయకులు రంగంపల్లి రాజుతో కలిసి ఆయన మాట్లాడారు.

- బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించుకుంటున్న ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి తలసాని పాల్గొని అభివృద్ధిపై చర్చించేందుకు సవాలుకు సిద్ధమా.. అంటూ చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు.
- గతంలో కేంద్ర కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధిపై చర్చించేందుకు చేసిన సవాలు ఎందుకు స్పందిచలేదో.. మంత్రి తలసాని ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.
- ప్రగతి భవన్, అమర వీరుల స్థూపం వద్ద చర్చకు సిద్ధమని కేంద్రం సవాల్‌ను మంత్రి తలసాని విస్మరించడం విడ్డూరమన్నారు.

రూ.349 కోట్లతో ఫ్లైఓవర్ మంజూరు..

- అంబర్‌పేట్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రూ.349 కోట్ల ఫ్లైఓవర్‌ను మంజూరు చేయించారని ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న మెజార్టీ కమ్యూనిటీ హాళ్లు నిర్మించారన్నారు.
- ప్రభుత్వ పాఠశాలల అదనపు తరగతి గదులు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలో ఒక్క కమ్యూనిటీ హాల్‌ను నిర్మించారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

- 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలు కరువయ్యారా..? అని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్వయంగా బీజేపీ కార్యకర్తల వద్దకు వెళ్లి తమ పార్టీలో చేరాలని ఒత్తిడి తేవడం విడ్డూరమన్నారు. వారి పార్టీకి కార్యకర్తల కరువు ఉంటే తమ పార్టీ కార్యకర్తల వద్దకు వచ్చి చేరాల్సిందిగా అభ్యర్థిస్తున్నట్లు వారు ఎద్దేవా చేశారు. ఇలాంటి సంస్కృతి గతంలో అంబర్‌పేటలో ఎప్పుడు లేదన్నారు.

అంబర్‌పేట్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

కాచిగూడ: అంబర్‌పేట అభివృద్ధిపై నిత్యం అబద్ధాలు చెబితే నిజం అయిపోవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చిత్తశుద్ధి, అంకితభావం, నిజాయితీ ఇక్కడి ప్రజలకు తెలుసునని ఇప్పటికైనా అభివృద్ధిపై అబద్ధాలు మానుకుని బహిరంగ చర్చకు వస్తే వాస్తవాలు తెలియజేస్తామని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు అన్నారు. బుధవారం బర్కత్‌పురలోని పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, నర్సింగ్ యాదవ్, వనం రమేష్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, శ్యామ్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత, బి.పద్మావెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల తొలగింపు సరికాదు



నిరసనలో పాల్గొన్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ముషీరాబాద్: విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల తొలగింపు సరికాదని ఎస్.ఎల్.పద్మ, ప్రవీణ్‌లు అన్నారు. ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాంనగర్ చౌరస్తా వద్ద విద్యుత్ ఆర్టిజన్ 200 మంది కార్మికులను తొలగిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెదిరింపుల ద్వారా విద్యుత్ కార్మికుల సమ్మెను ఆపగలమనుకోవడం అవివేకమన్నారు.

- ఆర్టిజన్ కార్మికులు తమకు వస్తున్న జీతాలు అతి తక్కువ కాబట్టి పర్మినెంట్ వాళ్లకు ఇస్తామన్న 7 శాతం ఫిట్‌మెంట్ కంటే ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.
- అన్ని రకాల ప్రయోజనాలకు ఆర్టిజన్ కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరుతూ.. సమ్మె నోటీస్ ఇచ్చి చర్చలు విఫలమైన కారణంగా సమ్మె చేపట్టారన్నారు. విద్యుత్‌సంస్కరణ బిల్లు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రవి, లింగంగౌడ్, నల్లన్న, రాందాసు, జయ, భారతి, సావిత్రి, భార్గవి తదితరులున్నారు.

ఆలయ మంటపానికి భూమి పూజ



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం గ్రానైట్ మంటపం శంకుస్థాపన పూజలు నిర్వహించారు. దాత బజ్జూరి సుధాకర్ సుమారు రూ.3 లక్షలతో మండపం నిర్మిస్తున్నారన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మారెడ్డి, చైర్మన్ రవీందర్‌యాదవ్, ధర్మకర్తలు శ్రీనివాస్, కె.శ్రీధర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌గుప్తా, సురేందర ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎంపీ హనుమంతరావు

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వ పాలనలో ఎంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిందో శ్వేతపత్రం విడుదల చేయాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌లు డిమాండ్ చేశారు. 'హాథ్‌సే హాథ్ జోడో యాత్ర'లో భాగంగా బుధవారం గోల్నాక డివిజన్ కృష్ణానగర్‌లో వారు మాట్లాడుతూ.. ఏడాదికి రూ.2 కోట్ల ఉద్యోగాలను ఇస్తామన్న ప్రధాని 8 ఏళ్లలో 16 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా.. అని ప్రశ్నించారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ నేతలు వేణుగోపాల్ స్వామి, రమేష్ బాబు, రోహిణ్‌రెడ్డి, బొల్లు కిషన్, శ్రీకాంత్‌గౌడ్, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, రామ్మోహన్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిట్స్‌తో విద్యార్థిని మృతి

చిక్కడపల్లి: ఫిట్స్‌తో విద్యార్థిని మృతి చెందిన ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చిక్కడపల్లిలో తన సోదరి ఆత్మమ్మ, నాయనమ్మలతో నివసించే విజయసాగన్య (23) బీ- ఫార్మసీ చదువుతోంది. కాగా మంగళవారం ఉదయం బాత్‌రూంలో ఫిట్స్ వచ్చి ఆమె తల బకెట్‌లో పడిపోయి చనిపోయిందని పోలీసులు తెలిపారు. ఎస్సై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా నాయకుడిగా ప్రజల్లోనే గుర్తింపు పొందాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్.రమణ

కాచిగూడ: నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందినప్పుడే పదవులైనా, ఉన్నత స్థానాలైనా వస్తాయని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఎల్.రమణ అన్నారు. అఖిల భారత పద్మశాలీ సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రాజ్‌మోహల్లా నారాయణగూడ పద్మశాలిభవన్‌లో 'రాబోయే ఎన్నికలు పద్మశాలీల పాత్ర' అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎల్.రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశాలీ సమాజంలో ఎవరికి ఏ సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని చెప్పారు. రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. జెండాలు ఎజెండాలు పక్కనపెట్టి పద్మశాలీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీల టికెట్లు అడిగే స్థాయి నుంచి శాసించే స్థాయికి పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలన్నారు.

- దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీలు రాజకీయంగా చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. జూన్ 4న నగరంలో జరిగే పద్మశాలీ శంఖారావ సభలో లక్షలాదిగా పద్మశాలీలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలీ సంఘం రాజకీయ విభాగం జాతీయ అధ్యక్షుడు బొల్లి శివశంకర్, గడ్డం జగన్నాథం, కారంపూడి జనార్దన్, మచ్చ ప్రభాకర్ రావు, మురళి, భాస్కర్, వెంకన్న, రాములు, జగదీష్, సురేష్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలను తొలగించండి !



అయ్యప్ప ఆలయ సమీపంలో..


కవాడిగూడ/అంబర్‌పేట్ : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని అడ్వకేట్ కాలనీలో చెట్లు విరిగిపడ్డాయి. ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్ల ఎదుట కూలిపడిన చెట్ల కొమ్మలను తొలగించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని వెంటనే తొలగించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

- డీడీ కాలనీ, మల్లికార్జున్‌నగర్, బాగ్‌అంబర్‌పేట, తిలక్‌నగర్, శివంరోడ్డు తదితర ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో 2 నుంచి 3 గంటల పాటు విద్యుత్ నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లు, చెట్ల కొమ్మలను ముందస్తుగా గుర్తించి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఈదురు గాలులకు ఇళ్ల ఎదుట కూలిపడ్డ చెట్లు

వర్షాలతో ఇబ్బంది పడకుండా చర్యలు



అరుంధతినగర్ బస్తీలో ఏఈ ప్రవీణ్‌తో కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి: వర్షాల కారణంగా బస్తీల్లో సమస్యలు ఏర్పడకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం డివిజన్‌లోని అరుంధతీనగర్, సబర్మతీనగర్ బస్తీలలో బీజేపీ యువ నాయకులు ఎ.వినయ్‌కుమార్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్‌లతో పాటు ఆమె బస్తీలో పర్యటించారు. బీజేపీ ఏబీసీ మోర్చా ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, జీడిరాజు, ప్రశాంత్, డేవిడ్, సతీష్, బస్తీ నాయకులు స్వామిదాస్, రాజు, బాగ్యమ్మలు పాల్గొన్నారు.

అరుంధతినగర్ బస్తీలో..

అరుంధతినగర్ బస్తీలో వరదనీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు ముఠా జైసింహా అధికారులను కోరారు. బుధవారం తెల్లవారు జామున భారీ వర్షం కారణంగా గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతీనగర్ బస్తీలో వరదనీరు చేరడంతో బస్తీవాసులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ అరుంధతీనగర్ బస్తీకి చేరుకుని బస్తీ నాయకులతో మాట్లాడి వారికి భరోసాను ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు విషయాన్ని ఎస్‌డీపీ డీఈ ప్రవీణ్ కోరారు. ముఠా జైసింహ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా వారికి అండగా ఉంటామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ముఠానరేష్, శ్రీనివాస్‌గుప్తా, రాజ్‌కుమార్, నాగుల ప్రకాష్, నరస్వతి, సుధా, భాగ్యలక్ష్మి, స్థానిక బస్తీ అధ్యక్షుడు మెరుగుశ్రీనివాస్‌యాదవ్, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

రైల్లో ప్రయాణికురాలి ఆభరణాల చోరీ

కాచిగూడ: మైసూర్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... బేగంపేట్‌కు చెందిన రమేష్‌రావు భార్య ప్రభాకర్‌రావు (74) బెంగుళూర్ నుంచి కాచిగూడకు రావడానికి మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణించింది. కాగా కాచిగూడ రైల్వేస్టేషన్‌లో దిగి బేగంపేట్‌లో ఉన్న తన ఇంటికి వెళ్లారు. అనంతరం ఇంటి వద్ద బ్యాగును చూసుకునే సరికి బ్యాగులో ఉన్న 10 తులాల 1గ్రాము బంగారు ఆభరణాలు, రూ.11వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. బుధవారం రాత్రి బాధితురాలు కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

తిలక్‌నగర్‌లో బస్తీ దవాఖానా ప్రారంభం



బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు, కార్పొరేటర్ అమృత

నల్లకుంట: సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో రకాలుగా సేవలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఇందులో భాగంగానే పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ అమృతతో కలిసి ప్రారంభించారు.

- తిలక్‌నగర్ బస్తీలో బస్తీ దవాఖానా ఏర్పాటుతో ఇప్పుడు ఇంటికి దగ్గరలోనే బస్తీవాసులకు అన్ని రకాల వైద్య సేవలు లభిస్తాయన్నారు.
- ఒక డాక్టర్, స్టాఫ్ నర్సు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఔట్ పేషంట్ (ఓపీ), ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణీలు- బాలింతలకు ఆరోగ్య పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్త హీనత, షుగర్, బీపీ, క్యాన్సర్, ఇతర ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరిరక్షణ- అవగాహన- చైతన్యం వంటి 57 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.
- అవసరమైన అత్యవసర సమస్యలకు రెఫరల్ ఆసుపత్రులుగా ఉండే సీహెచ్‌సీలు, ఇతర ప్రభుత్వ దవాఖానాలకు ఇక్కడి సిబ్బంది రెఫర్ చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికుల కోసం బస్తీ దవాఖానా ఏర్పాటు చేయించినందుకు స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తిలక్‌నగర్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి పటేల్, బీఆర్‌ఎస్ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకులు గోనే ప్రదీప్‌రావు, అడ్వకేట్ సత్యనారాయణ, భాస్కర్‌గౌడ్, శంకర్, బస్తీ పెద్దలు శ్యామ్‌రాజ్ తదితరులున్నారు.



స్థానికులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ఘనంగా పాఠశాల గ్రాడ్యుయేషన్ డే



అంబర్‌పేట: డీడీ కాలనీలోని నారాయణ పాఠశాలలో ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పట్టాలను అందించి అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీ ఎం బాలపరమేశ్వర్, ప్రిన్సిపాల్ మౌనిస్టాలిన్, కో- ఆర్డినేటర్లు నూర్ జహాన్, లక్ష్మీభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ శిరీష, సుజాత, ఏఓ మల్లికార్జున్‌రెడ్డిలతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తి పురస్కారం ప్రదానం

కాచిగూడ: శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో బర్కత్‌పురకు చెందిన జోర్రిగల శ్రీధర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు బీసీ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జోర్రిగల శ్రీధర్ అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఈ అవార్డును నిర్వహక సంస్థ అందజేసింది. అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. డాక్టర్ ఎస్.వేణుగోపాల్‌చారి, జి.కృష్ణ, నరేందర్‌గౌడ్ తదితరులున్నారు.



రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు ఇవ్వాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులు ఇవ్వాలని కోరుతూ పీవైఎల్, పీఓడబ్ల్యూ ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ మండల తహసీల్దార్ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతో పాటు సన్నబియ్యం వచ్చేలా చూడాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. గత కొన్ని నెలలుగా సక్రమంగా రేషన్ సరుకులు ఇవ్వకపోవడంతో పేదరికంలో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచి నూనె, కందిపప్పు, ఉప్పు, కారం, పసుపు, పల్లీలు, పంచదార, గోధుమలు ఇవ్వాలని కోరారు. పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ప్రదీప్, పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీబాయి, వరలక్ష్మి, నాయకులు రవికుమార్, కృష్ణ, మీనా, సహానాబేగం తదితరులున్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



ప్రభుత్వ బాలికల సదన్‌లో లైబ్రరీని ప్రారంభిస్తున్న భారతి హోళికేరి

కాచిగూడ: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, జువైనల్ వెల్ఫేర్ కమిషనర్ భారతి హోళికేరి ఐఏఎస్ అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు ఆకర్షణ సతీష్ ఆధ్వర్యంలో నింబోలిఅడ్డలోని ప్రభుత్వ బాలికల సదనం (జువైనల్ హోం)లో 'ఆకర్షణ' పేరుతో ఏర్పాటు చేసిన 3వ లైబ్రరీని తెలంగాణ ఉమెన్ సెఫ్టీ వింగ్ అడిషనల్ డైరెక్టర్ ఐపీఎస్ శిఖాగోయల్‌తో కలిసి ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాలన్నారు. విద్యతోనే బాలికల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

- గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు ఒకేచోట దొరుకుతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
- ఆధునిక గ్రంథాలయాలు సామాజిక చైతన్యానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. శిఖాగోయల్ ఐపీఎస్, జువైనల్ హోం ఏసీపీ చారువాక్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జా రాజా అలీబేగ్, సూపరింటెండెంట్ కృష్ణవేణి, మైథిలి, గోపీకుమార్, నవీన్‌కుమార్, నాగేశ్వర్ రావు, రవికుమార్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



జంభావినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. బుధవారం వాటర్ వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎలాంటి ఫిర్యాదులు అందిన వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎంలు మోహన్‌రాజ్, కార్తీక్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ డీఈ సన్నీ, మేనేజర్లు నవీన్, కృష్ణమోహన్, శ్రీధర్, జ్యోతి, శివ, నాయకులు ఆర్.మోజెస్, ముచ్చకుర్తి ప్రభాకర్, సాయికృష్ణ, ఆకుల అరుణ్, పోతుల శ్రీకాంత్, మీసాల ప్రసాద్ తదితరులున్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం..

- ముషీరాబాద్ డివిజన్‌లోని జంభావినగర్‌లో గత 15 ఏళ్ల ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించడానికి 10 అంగుళాల పైపులైన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.
- స్థానికంగా ఉన్న 8 అంగుళాల పైపులైన్‌ల కారణంగా రోజూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.
- ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం జంభావినగర్లో డ్రైనేజీ మురుగు ఇళ్ల ముందు నుంచి ఏరులైపారుతుండటంతో జలమండలి సెక్షన్ మేనేజర్ నవీన్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ లీకేజీ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.
- డ్రైనేజీ మురుగు ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని సూచించారు.
- పైపులైన్ కనెక్షన్ కోసం అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై జలమండలి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు సోమన్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు కె.నర్సింగ్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, పూస గోరఖ్‌నాథ్, నక్క శ్రీనివాస్‌గౌడ్, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులున్నారు.